క్లుప్తంగా

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం..

ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

మహబూబాబాద్: అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం రాత్రింబవళ్లు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపోటములు సహజమన్నారు. ఎన్నికలలో ఓటమిపై సమీక్షించుకుని బావి కార్యాచరణ నిర్ణయిస్తామన్నారు. ఫలితాన్ని గౌరవించడం అందరి బాధ్యత అన్నారు. మానుకోట అభివృద్ధికి నిరంతరం మా వంతు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ పాలన సాగాలని కోరుకుంటున్నామన్నారు.

సీపీఐ సంబురాలు



నెహ్రూసెంటర్: సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ, కాంగ్రెస్ కలిసి పోటీ చేయగా ప్రజలు సీపీఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి డాక్టర్ భూక్య మురళీనాయక్‌ను అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి సీపీఐ వెన్నంటి ఉండి ప్రచారంలో తమదైన పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణమైంది. సీపీఐ పార్టీ ప్రత్యక్షంగా మద్దతివ్వగా సీపీఎం పరోక్షంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వడంతో కామ్రేడ్లతో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపు సాధ్యమైంది.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణ

దంతాలపల్లి: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆదివారం ఘర్షణ చోటు చేసుకంది. అభ్యర్థి రాంచంద్రునాయక్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ చేపడుతున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై రాళ్లు విసిరారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పాలాభిషేకం

కేసముద్రం: రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై ఆదివారం కేసముద్రంవిలేజ్‌లోఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ యూత్ రాష్ట్ర నాయకుడు సంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మెండు శేఖర్, సుందర్ వెంకన్న, సత్యం, రవి, పోలెపల్లి చెన్నారెడ్డి, ఆవుల సారయ్య, మాచర్ల వీరస్వామి, కదిర సోమయ్య, వెంకన్న, మహేందర్ పాల్గొన్నారు.

బీజేపీ విజయంపై సంబురాలు

గార్ల: రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించడంపై ఆదివారం గార్లలో బీజేపీ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్‌కుమార్‌జైన్, జంపాల శ్రీను, బుచ్చిబాబు, దేవా, రాము, వీర్యానాయక్, గణేష్, చిరంజీవి, కత్తి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి వ్రతాలు



గార్ల: గార్లలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మర్రిగూడెం వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో కార్తీకమాసం వన భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత దేవాలయం ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. కార్యక్రమంలో అత్తులూరి సత్యం, కొదుమూరి రాకేష్, పుల్లఖండం రమేష్‌బాబు, శ్రీనివాస్‌గుప్తా, కనకశేఖరం, శ్రీనివాస్, కామేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామిని దర్శించుకున్న రాంచంద్రునాయక్



కురవి: డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ విజయం సాధించాడు. దీంతో ఆదివారం మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారిని దర్శించుకున్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



బయ్యారం: ఉప్పలపాడులో..



మహబూబాబాద్ అర్బన్: మదర్‌థెరిస్సా సెంటర్‌లో సంబురాలు..



మరిపెడ: సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు



గూడూరు: సంబురాలు జరుపుకుంటున్న కార్యకర్తలు



కురవిలో..



గంగారం: సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు



గార్లలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



చిన్నగూడూరు: సంబురాల్లో పాల్గొన్న నాయకులు



నెల్లికుదురు: మండల కేంద్రంలో..



కేసముద్రంలో..



డోర్నకల్‌లో కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ



మహబూబాబాద్ అర్బన్: ఆర్టీసీ బస్టాండ్ వద్ద..

మహబూబాబాద్ అర్బన్: కాంగ్రెస్ ఎమ్మెల్యేగా డాక్టర్ భూక్య మురళీనాయక్ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందడంతో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు జిల్లా కేంద్రంలోని పాత, కొత్త బజారులోని నెహ్రూసెంటర్, మార్వాడి బజార్, మదర్‌థెరిస్సా సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలను జరుపుకున్నారు.

గూడూరు: మురళీనాయక్ గెలుపును హర్షిస్తూ స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా ప్రధాన బస్టాండ్ సెంటర్ చేరుకున్న నాయకులు రంగులు చల్లుకొని బాణాసంచా పేల్చారు. మండలంలోని రాములుతండా తన స్వగ్రామంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ కార్యకర్తలతో కల్సి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, హుస్సేన్ నాయక్, పానుగంటి వీరస్వామి, పేరాల సురేందర్, కుమార్, జోగయ్య, యాకయ్య పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాంచంద్రునాయక్ ఘనవిజయం సాధించడంతో పార్టీ శ్రేణులు ఊరూరా సంబురాలు జరుపుకున్నారు.

గార్ల/బయ్యారం: ఇల్లెందు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కోరం కనకయ్య భారీ మెజారిటీతో గెలుపొందడంపై గార్లలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, గుండా వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

గంగారం: ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా దనసరి అనసూయ (సీతక్క) భారీ మెజార్టీతో గెలుపొందడంతో గ్రామాల్లో ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీలు నిర్వహించి బాణాసంచా పేల్చి, స్వీట్లను పంపిణీ చేశారు.

నెల్లికుదురు: మురళీ నాయక్ గెలుపును కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు చిన్న పెద్దా తేడా లేకుండా ఆదివారం సంబరాలు జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు.

చిన్నగూడూరు: డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ విజయం సాధించడం తోభారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ చేపట్టి బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లూరి కృష్ణారెడ్డి, రావుల రంగారెడ్డి, గాడిపెల్లి జీవన్, వడ్లకొండ ఆదాం, వడ్లకొండ విజయ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మురళీనాయక్ విజయంపై కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లో, వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లం రమ, పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ, వోలం రమేష్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: డోర్నకల్ ఎమ్మెల్యేగా రాంచంద్రునాయక్ గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి, బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు.

కురవి: కురవి, సీరోలు మండలాల్లోని అన్ని పోలింగ్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వీరభద్రస్వామి ఆలయం వద్ద నుంచి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు.

పెద్దవంగర: పాలకుర్తి ఎమ్మెల్యేగా మామిడాల యశస్విని రెడ్డి విజయం సాధించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సందర్భంగా మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్, ప్రస్తుత వడ్డెకొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: రాంచంద్రునాయక్ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తు మరిపెడ మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, వంటికొమ్ము అప్పారెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, గంగయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, అల్వాల ఉపేందర్, వీరయ్య, జినక బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యం

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో మానుకోట, డోర్నకల్ నియోజకవర్గాలకు సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళీనాయక్‌కు 1,15,439 ఓట్లు, పోస్టల్ ఓట్లు 1205 రాగా అన్ని కలిపి 1,16,644 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌కు 66,177 ఓట్లు, పోస్టల్ ఓట్లు 296 మొత్తం 66,473 కాగా బీఆర్ఎస్‌పై మురళీనాయక్ 50, 177 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా కాంగ్రెస్ అభ్యర్థికి వేశారు. మానుకోట నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,53,342 కాగా 2,08,598 ఓట్లు పోలయ్యాయి.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓట్ల ఆధిక్యం రౌండ్‌ల వారీగా..

డాక్టర్ మురళీనాయక్: 1) 5578, (2) 4912, (3) 5759, (4)5489, (5)5670, (6)6344, (7)7163, (8) 5300, (9)5895, (10)5390, (11)6185, (12)5630, (13)6049, (14)5254, (15)6101, (16)5850, (17)4784, (18)5917, (19)6092, (20)5335, (21)742 మొత్తం 1,15, 439 ఓట్లు.

బానోత్ శంకర్‌నాయక్: 1)3828, (2)3099, (3) 3433, (4)3170, (5)3804, (6)2690, (7)3903, (8)3642, (9)3709, (10)2617, (11)3214, (12)3617, (13)3500, (14)3170, (15)3079, (16)3454, (17)2802, (18)2672, (19)2602, (20)3677, (21)495 మొత్తం 66,177 ఓట్లు.

మురళీనాయక్ ఆధిక్యత: 1)1750, (2)1813, (3)2326, (4)2319, (5)1866, (6)3654, (7)3260, (8)1658, (7)3260, (8)1658, (9)2186, (10)2773, (11)2971, (12)2013, (13)2549, (14) 2084, (15)3022, (16)2396, (17)1982, (18)3245, (19)3490, (20)1658, (21) 247 కాగా అధిక్యత 49,262 ఓట్లు వచ్చాయి.

డోర్నకల్ మున్సిపాలిటీ కాంగ్రెస్‌కే పట్టం

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 10 పోలింగ్ బూతుల పరిధిలోని 15వార్డుల ఓటర్లు కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి 5922 ఓట్లు సాధించగా, బీఆర్ఎస్ అభ్యర్థి 2328 ఓట్లు సాధించడంతో కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ 3594 ఓట్ల మెజారిటీ సాధించాడు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్‌పై 53,131 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు.

'కేసీఆర్ ఉద్యమకారులను గుర్తించలేదు'



కేసముద్రం: నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

కేసముద్రం: ఉద్యమకారులను విస్మరించినందుకే కేసీఆర్ ప్రభుత్వం కోల్పోయిందంటూ ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేదన్నారు. తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి చనిపోయిన ఇదే రోజున కేసీఆర్ పతనం ప్రారంభమైందన్నారు. ఉద్యమకారులను గుర్తించింది కాబట్టే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో చాగంటి కిషన్, పోలెపాక నాగరాజు, నర్సింహరెడ్డి, సామల నర్సయ్య, శ్రీను, సోమారపు వెంకటయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం



మాట్లాడుతున్న విజయసారథి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ నియోజకవర్గంలో దశాబ్ది కాలంగా సాగుతున్న సాగుతున్న అణిచివేతలు, భూకబ్జాలు, అనేక రకాలుగా దగాపడ్డ దశాబ్దికాలం మానుకోటకు ఓటరు తీర్పుతో విముక్తి కలిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీనాయక్ గెలుపు సందర్భంగా ఆదివారం ర్యాలీ, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసారథి మాట్లాడుతూ.. అవినీతి పాలనకు చరమగీతం పాడి విద్యావంతుడిని గెలిపించడం ఆమోద యోగ్యమన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపాడు. కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వరిపెల్లి వెంకన్న, సాంబలక్ష్మీ, నర్ర శ్రావణ్, మేక వీరన్న, మంద శంకర్ పాల్గొన్నారు.

లెక్కింపులో బీఎస్ఎన్ఎల్ సేవలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు ఏర్పాటు చేయగా ఆదివారం బీఎస్ఎన్ఎల్ టెక్ సపోర్ట్ ఇంజనీర్ శరత్ ఆధ్వర్యంలో సేవలు అందించారు. హరిహర కమ్యూనికేషన్స్ ఫ్రాంచైజీ ద్వారా బీఎస్ఎన్ఎల్ తన పూర్వవైభవం కనబరిచింది. లెక్కింపు సందర్భంగా ఎటువంటి అంతరాయం లేకుండా ఇంటర్నెట్, లాండ్ లైన్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ వచ్చినప్పుడు కూడా బీఎస్ఎన్ఎల్ సేవలు అందించామని ఆయన తెలిపారు.

వీధులు నిర్మానుష్యం



డోర్నకల్: ఆదివారంతోపాటు ఓట్ల లెక్కింపు జరుగుతుండడంతో డోర్నకల్ పట్టణంలోని పలు వీధులు నిర్మానుష్యంగా మారాయి. ఉదయం కూరగాయలు, మాంసం మార్కెట్ తదితర ప్రాంతాల్లో కొంతసేపు సందడి కనిపించినా 10గంటల నుంచి మధ్యాహ్నం వరకు వీధులన్నీ నిర్మానుష్యంగా మారాయి.

గోడకూలి బాలుడి మృతి

మహబూబాబాద్ రూరల్: గోడకూలి బాలుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని కంకర బోర్డు ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. టౌన్ ఎస్సై వి.దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని కఊకరబోర్డుకు చెందిన ఎస్‌కె మోయిన్‌పాష, ఆయన కుమారుడు మతాన్ (14) శనివారం అర్ధరాత్రి సమయంలో తమ ఇంటి ఆవరణలో మటన్ కోస్తున్నారు. అదే సమయంలో వారి ఇంటి పక్కన నివాసితుల గోడ ప్రమాదవశాత్తు కూలి మతాన్‌పై పడింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు ఆ బాలుడు మృతి చెందాడని తెలిపారు. మృతుడి తల్లి మహమూద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

పెద్దవంగర: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంత గ్రామానికి వచ్చి తిరిగివెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామానికి చెందిన అనపురం ఎల్లగౌడ్ సత్యవతి దంపతుల సంతానం మంజునాథ్ (23) హైదరాబాద్‌లో ర్యాపిడో నడుపుకుంటూ తన కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చి తిరిగి శుక్రవారం తెల్లవారు జామున హైదరాబాద్‌కు తన బైక్‌పై బయలుదేరాడు. తొర్రూరు-తిర్మలగిరి ప్రధాన రహదారి సూర్యాపేట జిల్లా తిర్మలగిరి మండలలోని జలాల్‌పురం గ్రామ పరిధిలోని మర్రికుంట తండా స్టేజీ వద్ద గుర్తు తెలియన వాహనం ఢీ కొట్టింది. ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు.

రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ



ప్రయాణికులతో రద్దీగా కనిపిస్తున్న రైల్వేస్టేషన్

మహబూబాబాద్ రూరల్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవటం కోసం వివిధ పట్టణాల నుంచి మహబూబాబాద్, చుట్టు పక్కల ప్రాంతాలకు వచ్చిన వారు తిరుగు ప్రయాణం కావడంతో ఆదివారం రైల్వేస్టేషన్ ప్రయాణికులతో రద్దీగా కనిపించింది. ఉదయం నుంచే ప్రయాణికులు రైల్వే స్టేషన్ చేరుకుని వారు వచ్చిన ప్రాంతాలకు బయలుదేరి వెళ్లారు.

ఉద్యమానికి ఊపిరి పోసింది శ్రీకాంతాచారి



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న అసోసియేషన్ బాధ్యులు



గార్ల: శ్రీకాంతాచారికి కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబాబాద్: తెలంగాణ మలి దశ ఉద్యమానికి తన ప్రాణత్యాగంతో ఊపిరి పోసి ఆత్మ బలిదానం చేసిన వ్యక్తి శ్రీకాంతాచారి అని విశ్వకర్మ వెల్ఫేర్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఓంకార్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శ్రీకాంతాచారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఉల్లి విద్యాసాగర్, ఉపేంద్రాచారి, సోమయ్య, లక్ష్మణాచారి, రత్నమాచారి, సోమనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి కొవ్వొత్తులతో నివాళి

గార్ల: శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో కొవ్వొత్తులతో శ్రీకాంతాచారికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంపాల విశ్వ మాట్లాడారు. శ్రీకాంతాచారి త్యాగం మరువలేమన్నారు. కార్యక్రమంలో వజ్రం నాగేశ్వరరావు, తోడేటి శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, యాకూబ్‌పాషా, సంపత్, రాందాస్, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, బిందు దంపతులు

మహబూబాబాద్ రూరల్: మానుకోట మండలంలోని రెడ్యాల గ్రామంలో గల శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి వారి దేవాలయ ప్రథమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గ్రామ సర్పంచ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఆర్ఐ వెన్నం విజయకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాములోరి కల్యాణం ఆదివారం కనులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ కిషోర్ త్రిపాఠి ఆధ్వర్యంలో సహ అర్చకులు వేద మంత్రాల నడుమ శ్రీ సీతారాముల కల్యాణం జరిపారు. వందలాది మంది భక్తులు కల్యాణోత్సవానికి హాజరై తిలకించారు. భక్తులకు కల్యాణం అనంతరం తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో వెన్నం రాఘవేందర్, శ్రీకాంత్‌రెడ్డిబిందురెడ్డి, విజయకాంత్‌రెడ్డి శిల్పారెడ్డి, సామ రాజవర్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, చెంచారపు సత్తిరెడ్డి, మల్లయ్య, బిక్షం, మధుసూదన్‌రెడ్డి, సూరయ్య, కార్తీక్, బొడ్డుపల్లి ఉపేంద్రం పాల్గొన్నారు.

ఖోఖోలో వరంగల్ జట్టు ఫస్ట్

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 16వ డివిజన్‌లోని ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్‌లో అండర్-14 బాలబాలికలకు నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో వరంగల్ బాలుర జట్టు ప్రథమ స్థానంలో నిలిచి చాంపియన్‌షిప్‌ను కై వసం చేసుకుంది. ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఆరు జిల్లాల జట్లు పోటీలో పాల్గొనగా బాలురు, బాలికల విభాగాల్లో వరంగల్ జట్టు మొదటి స్థానంలో, బాలుర విభాగంలో మహబూబాబాద్ జిల్లా జట్టు రెండో స్థానంలో నిలిచింది. బాలిక విభాగంలో ములుగు జిల్లా రెండో స్థానంలో నిలిచింది.